# పత్రికా ప్రకటన

**తేది: 02.09.2022**

ద్రావిడ విశ్వవిద్యాలయం ఎన్‌సీసీ క్యాడెట్ వి.శిల్పను వర్శిటీ వైస్–ఛాన్సలర్ ఆచార్య తుమ్మల రామకృష్ణ, రిజిస్ట్రార్ డా.ఎ.కె.వేణుగోపాల్ రెడ్డిలు సన్మానించి అభినందించారు. వర్శిటీ విద్యార్థిని అయిన వి.శిల్ప ప్రతిష్టాత్మకమైన 75వ ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ – స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా దేశ రాజధాని ఢిల్లీ రెడ్ ఫోర్ట్ వద్ద పెరేడ్‌లో పాల్గొని మెడల్ మరియు బ్యాడ్జిని పొందడం గర్వకారణమని అన్నారు. చిత్తూరు జిల్లాలో మొట్టమొదటి సారిగా వర్శిటీకి చెందిన విద్యార్థిని వి.శిల్ప ఢిల్లీ రెడ్‌పోర్ట్‌లో పెరేడ్‌లో పాల్గొని దేశ డిఫెన్స్ మంత్రిచే మెడల్‌ను పొందడం వర్శిటీకే కాకుండా జిల్లాకే గర్వకారణమని అన్నారు. విద్యార్థి దశ నుంచే ప్రతి ఒక్కరూ ఏదో ఒక రంగంలో అభివృద్ధి చెందేందుకు ఒక లక్ష్యాన్ని ఎంచుకోవాలన్నారు. ఐఏఎస్, ఐపీఎస్, ఐఆర్ఎస్ లాంటివే కాకుండా దాదాపు 800 రకాల సెంట్రల్ గవర్నమెంట్ ఉద్యోగాలు ఉన్నాయని.. విద్యార్థులు విద్యార్థి దశను తేలికగా తీసుకోకుండా.. కాలక్షేపం చేసుకోకుండా.. ఏదో ఒకటి సాధించేందుకు కృషి చేయాలన్నారు.

రిజిస్ట్రార్ డా.ఎ.కె.వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ... ఒక మారుమూల ప్రాంతానికి చెందిన శిల్ప మన విశ్వవిద్యాలయం నుండి మొట్టమొదటి సారిగా ఢిల్లీ రెడ్‌ఫోర్ట్ స్వాతంత్ర్య దినోత్సవ పెరేడ్‌లో పాల్గొన్నందుకు మనస్ఫూర్తిగా అభినందిస్తున్నట్లు తెలిపారు. ఇలాంటి పెరేడ్‌కు వెళ్ళడం అందరికీ అవకాశం రాదని, ఎంతో కృషి పట్టుదలతో ద్రావిడ వర్శిటీ తరపున ఒక విద్యార్థిని ఢిల్లీ వరకు వెళ్ళి రావడం గర్వకారణంగా ఉందన్నారు. వర్శిటీ తరపున ఎన్‌సీసీ విద్యార్థినీ విద్యార్థులు ఇలాంటి విజయాలను ఇంకా ఎన్నో సాధించాలని ఆకాంక్షించారు.

అనంతరం విద్యార్థిని శిల్పను ఈ సందర్భంగా శాలువాలతో సత్కరించి అభినందించారు. అదేవిధంగా వర్శిటీ ఎన్‌సీసీ విభాగాన్ని వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో వర్శిటీ ఎన్‌సీసీ విభాగం ఇన్‌చార్జ్ ప్రసాద్ నాయక్, మణివేల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**– డా.పి.మురళీకృష్ణారెడ్డి, పిఆర్ఓ, ద్రావిడ విశ్వవిద్యాలయం, కుప్పం**


NCC





